నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 28, జూన్ 2024 పేజీలు - 8

# ఎమ్మెల్యేను కలిసిన అర్బన్ బ్యాంకు చైర్మన్, పాలకవర్గం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గురువారము ఆయన నివాసం లో నూతనముగా గెలుపొందిన పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్, పాలకవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం శాలువాతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్‌గా ఎన్నికైన తడక రమేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి పాలకవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, కొట్టం కరుణాకర్ రెడ్డి, బ్యాంకు వైస్ చెర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్లు ఏలే హరిశంకర్, రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, కర్నాటి భార్గవి, బాలనర్సింహా, గుండు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లు, ప్రొఫేసర్ల నిరసన పై కలెక్టర్ వివరణ



నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి నిరసన వ్యక్తం చేస్తున్న డాక్టర్లు, ప్రొఫేసర్లు విభాగాల అధిపతులతో మాట్లాడుతూ ప్రధానాసుపత్రిలో శానిటేషన్ , టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ వంటి మౌళిక సదుపాయాల కల్పన సేవలపై మాత్రమే జిల్లా అధికారులు పరిశీలించి పరిశీలన చేసి సమాచారం ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, అంతేగానీ డాక్టర్ల, ప్రొఫేసర్ల పనితీరు వారి వృత్తిపై కాదని, అలాగే వారిపై ఎలాంటి నియంత్రణ అధికారాలు ఇవ్వ లేదని స్పష్టం చేశారు. ఓపి, స్పెషాలిటి వార్డులకు సంబంధించి డాక్టర్ల హాజరు, రిజిస్టర్ల పరిశీలన మాత్రమే చేయమని ఉత్తర్వులలో పేర్కొనడం జరిగిందని, డాక్టర్లకు సంబంధించి వారి వృత్తికి సంబంధించి వారిపై ఎలాంటి ప్రశ్నలు అడగడం లేదా ఇతర నియంత్రణకు ఎవరికి అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు ఆసుపత్రిని సందర్శించిన సమయంలో వైద్యుల హాజరు పట్టికను మాత్రమే చూస్తారని, ముఖ్యంగా పరిపాలనలో అంతర్భాగమైన అన్ని విభాగాలలో వార్డులలో పారిశుద్యం సరిగా ఉన్నది లేనిది అన్నింటిని పరిశీలించి నివేదిక ఇస్తారని తెలిపారు. రోగుల భోజనంకు సంబంధించి వంటగది శుభ్రంగా ఉందా లేదా? భోజనశాల శుభ్రంగా ఉన్నది లేనిది పరిశీలిస్తారని, భోజనానికి వాడుతున్న కిరాణా సామాగ్రి, కూరగాయలు, పప్పుదినుసులు వంటివి తాజాగా ఉన్నది లేనిది, నిలువ ఉన్న వాటిని వాడుతున్నది లేనిది తనిఖీ సందర్భంగా జిల్లా అధికారులు పరిశీలించి తెలియజేయడం జరుగుతుం దన్నారు. ఈ విషయాలన్నీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆసుపత్రి డాక్టర్లు, పర్యవేక్షకులు, డిసిహెచ్ఎస్ అందరి సమక్షంలో తెలియజేయడం జరిగింది.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను సందర్శించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

## థర్మల్ పవర్ స్టేషన్ పనులపై వైటిపిఎస్ అధికారులతో సమీక్ష

నల్గొండ జిల్లా బ్యూరో



యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను గురువారం నాడు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సందర్శించారు. థర్మల్ పవర్ స్టేషన్ పనులపై వైటిపిఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి దామరచర్ల మండలంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను సందర్శించారు. పనుల పురోగతిపై ఆయన వైటిపిఎస్ ఉన్నతాధికారులతో సమీక్షించారు. పనులు నడుస్తున్న తీరును అధికారులతో కనుక్కోవడమే కాకుండా, పనులు జరిగే ప్లాంట్‌కు వెళ్లి ప్రత్యక్షంగా పనులను పరిశీలించారు. థర్మల్ పవర్ స్టేషన్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే పరిష్కరించాలని మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావును ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల థర్మల్ పవర్ స్టేషన్‌లో పనిచేసే కార్మికులు జ్వరాల బారిన పడకుండా చూసుకోవాలని, వారికి అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ప్లాంట్ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు. వైటిపిఎస్‌కు సంబంధించి భూసేకరణ బకాయిలు ఉన్నట్లయితే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆర్డీవోను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వైటిపిఎస్ ఛీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, వైటిపిఎస్ డిఎస్పీ తదితరులు ఉన్నారు.

# దేశ వ్యాప్తంగా జూలై 1వ తేది నుండి అమలు కానున్న నూతన చట్టాలు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్

నల్గొండ జిల్లా బ్యూరో

నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో నందు దశల వారిగా ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ పాల్గొని ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. జులై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో జిల్లాలోని ప్రతి అధికారులు, సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్, నల్గొండ డియస్పి శివ రాంరెడ్డి, డి.సి.ఆర్బీ డిఎస్పీ సైదా, సిఐలు రాఘవరావు, కరుణాకర్, మహాలక్ష్మయ్య, సైదులు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.




# వాహనాలను నిలుపుటకు కేరాఫ్ అడ్రస్ మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- మెయిన్ గేటు లేకపోవడంతో వాహనాలకు నిలుపుతున్న స్థానికులు
- ఆసుపత్రిలో విచ్చల విడిగా విహరిస్తున్న పందులు గేదెలు కుక్కలు
- వేదిస్తున్న గ్యాస్ ట్రబుల్ మందుల కొరత





మునుగోడు, మేజర్‌న్యూస్ : రోగులకు సరైన వైద్యం అందించుటకు ఆరోగ్య సంజీవినిగా వెలుగొందుతున్న మునుగోడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాహనాలను నిలుపుటకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని స్థానికుల నుండి విమర్శలు వెల్లువెత్తున్నాయి. గత కొంత కాలంగా మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొంత మంది వాహనాలను నిలుపుచుండడటంతో ఇదే అదునుగా భావించిన సంతకు వచ్చిన వ్యాపారస్తులు ప్రతి గురువారం ఆసుపత్రిలో విచ్చల విడిగా నిలుపుతున్నట్లు కొట్టొచ్చి కనిపిస్తుంది. దీంతో ఆసుపత్రికి వచ్చి పోయే వాళ్ళు ఇది ప్రభుత్వ హాస్పిటలా లేక ప్రయివేట్ స్థలమా అని ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ప్రభుత్వాలు మారినా, ప్రజా ప్రతినిధులు మారిన, నిత్యం అనేక మంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్టించుకునే వారు లేరని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు భద్రత కోసం నైట్ వాచమన్, మెయిన్ గేటు ఉండాలి. కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాచ్ మెన్ లేకపోగా కనీసం మెయిన్ గేట్ లేకపోవడం గమనార్హం. దీంతో గేదెలు, పందులు కుక్కలు విచ్చలవిడిగా వివరిస్తుండ దాంతో హాస్పటల్‌కు వచ్చే

మిగతా 2లో

# బాలునాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ ః గిరిజన, దళిత, బిసి వార్గలు మైనార్టీలలో ఉన్న పేదల కోసం నిరంతరం అహర్నిశలు కష్టపడుతున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ తుకారం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. పేదల పెన్నిధిచ అశాజ్యోతిగా పిలవబడే దేవరకొండ ఎమ్మెల్యే పేదల కొసం ఎన్నో మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే ప్రతి గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి జెడ్పీ చైర్మన్‌గా అనుభవం ఉన్న బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరారు. మంత్రి పదవి కల్పించి గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పెంచాలని కోరారు. ఎమ్మెల్యే బాలు నాయక్‌కి ఖచ్చితంగా మంత్రి పదవి వస్తుందని తన ఆశాభావం వ్యక్తం చేశారు.



***చింతపల్లి :*** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కి చోటు కల్పించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాల్ వెంకటేశ్వర్‌నగర్ దేవాలయ కమిటీ చైర్మన్ ఉరే శ్రీదేవి లక్ష్మన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి జడ్పీ చైర్మన్ పదవులు చేసిన అనుభవం ఉన్నందున ఆయనకు మంత్రి పదవి కేటాయించాలన్నారు. దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్ కి మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతంలో యువతకు పరిశ్రమల స్థాపన జరిగి ఈప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అని అయినా ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా మంత్రి పదవి రావాలని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పెట్రోల్ బంక్ పై చర్యలు తీసుకోవాలి



నిడమనూర్ మేజర్ న్యూస్ః నిడమనూరు మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్‌పై చర్యలు తీసుకోవాలని పెట్రోల్ వినియోగదారులు కోరారు. కల్తీ పెట్రోల్‌ను అమ్ముతున్నట్లు గుర్తించిన వినియోగదారులు గురువారం బంకుముందు నిరసన వ్యక్తం చేశారు. శోభన్ అనే యువకుడు బైక్‌లో పెట్రోల్ కొట్టించుకొని వెళ్లగా కొద్దిదూరంగా బండి ఆగిపోవడంతో గమనించిన యువకుడు మెకానిక్ వద్దకు తీసుకెళ్లడంతో పెట్రోల్లో నీళ్లు కలిసినట్లు గుర్తించారు. నీరు కలిసిన పెట్రోల్ ను బంకు దగ్గరి తీసుకె ల్లి నిలదీయగా మరికొందరు కూడా తమకు గతంలో ఇలాంటి అనుభవం ఎదురైనట్లు పేర్కొని నిరసనకు దిగారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ ఈ బంకులో పెట్రోల్ కొట్టించుకున్న అందరూ ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. కల్తీ పెట్రోలు, డీజిల్‌తో వాహనాలు కొద్ది కాలానికే చెడిపోతున్నాయన్నారు. బంకు యాజమాన్యం అక్రమ సంపాదనకు పాల్పడి కల్తీ చేస్తున్నారని, దీంతో సామాన్యులు వాహనాలు చెడిపోయి తీవ్రంగా న ష్టపోతున్నారన్నారు. బంకులు కనీస సౌకర్యాలు లేవని, అధికారుల మామూళ్లకు ఆశపడి, పర్యవేక్షణ కొరవైందని అన్నారు. కల్తీ పెట్రోల్ అమ్ముతున్న బంకును సీజ్‌చేసి యజమానిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళన విరమింపచేశారు. ఈ విషయాన్ని ఆందోళనకారులు తహసిల్దార్‌కు సమాచారం ఇవ్వడంతో తహసిల్దార్ కృష్ణయ్య బంకు యజమానికని పిలిపించి తీవ్రంగా హెచ్చరించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో చిలుముల రాములు, చిత్రం శ్రీను, బొజ్జ యేసు, వింజమూరు శోభన్, గన్నపాక విజయ్, కందుల చంటి, బొజ్జ శేఖర్, చిలుముల నాఇన, దైద శ్రీకాంత్, లక్ష్మీ నారాయణ, దోరేపల్లి శ్రీను, కుమార్, వెంకన్న, నిరసనమెట్ట కృష్ణ కుమార్, దర్శనం కోటి, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన గ్రామ పంచాయతీ కార్మికులను పరామర్శించిన సిఐటియు జిల్లా కార్యదర్శి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః జూన్ 26న గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు కొరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాకు వెళ్తుండగా స్కిడ్ అయి టూవీలర్ పైనుండి కిందపడటం వల్ల వేమల నాగరాజు, పల్ల బాలకృష్ణ గాయాలు కాగా ఈ విషయం తెలుసుకొని పొనుగోడు గ్రామం వెళ్లి సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ ఎస్‌కె యాకూబ్‌త కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ గత్యంతరం లేక కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయవలసి వచ్చింది అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఆలోచించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రతి నెల నేరుగా గ్రామ పంచాయతీ వర్కర్స్ ఖాతాలోకి వెయ్యాలని నెమ్మాది కోరారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు షేక్ యాకూబ్, గోపగాని సత్యనారాయణ, బొడ్డు వీరబాబు, అనుముల అరీఫ్, బంటు సైదులు, మద్దెమడుగు వెంకటయ్య, మడిసి మడుగు వీరబాబు, కే సతీష్, మేడు వీరబాబు, వీర ప్రసాద్, చిటికెల చిన్న చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేరడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ



నేరడుచర్ల, మేజర్‌న్యూస్ ః వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బెల్లకొండ విజయలక్ష్మీ తోపాటు డైరెక్టర్లు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. చైర్మన్‌గా తాళ్ల సురేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లుగా కొడాలి మట్టయ్య, యల్లంచెరువు బాల్ రెడ్డి, షేక్ బాల సైదా, నల్లమల్ల రాజేష్, మచ్చ శ్రీను, మధుసూదన్ రెడ్డి, రామకృష్ణ, సైదిరెడ్డి, సంజీవ్ రెడ్డి, శ్రీను, వినయ్ కుమార్, సోమయ్యలు, బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ పాలక వర్గానికి పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరడుచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోణతం చిన వెంకట్ రెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షుడు సుబ్బారావు, పాలకవీడు ఎంపీపీ భూక్యాగోపాల్ నాయక్, నేరడుచర్ల జెడ్పిటిసి రాపోలు నరసయ్య, కాంగ్రెస్ నాయకులు మాలోత్ మోతీలాల్, పాలకవీడు మండల బీసీ సెల్ అధ్యక్షులు పేరూరి నాగయ్య, పాలకవీడు పోతురాజు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను నిలుపుటకు కేరాఫ్ అడ్రస్ మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

*(మొదటిపేజీ తరువాయి)*

రోగులు భయ భ్రాంతులకు గురవుతున్నామని వాపోతున్నారు.మండల కేంద్రంలో నిత్యం రద్దీగా గర్భిణులకు,రోగులకు ఒపి వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.ఇకనైనా జిల్లా ,మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోని వాహనాలను నిలకుండ నైట్ వాచ్ మన్ మరియు మెయిన్ గేటు సదుపాయాన్ని కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.గురువారం సంత దినం కావడంతో కొంత మంది హాస్పిటల్ కు వచ్చే అవసరమయ్యే గ్యాస్ ట్రబుల్ టాబ్లెట్ లు అడుగగా ఒక సంవత్సరం నుండి ఆ టాబ్లెట్‌లు రావడం లేదని చెప్పడంతో ఆశ్చర్యానికి లోను అయి తీవ్ర నిరాశతో వెళ్ళడం గమనార్హం.

# నేడే సర్వసభ్య సమావేశం

## హాజరుకానున్న ఎమ్మెల్యే బాలునాయక్



## ఎమ్‌పిడిఓ దానియల్

డిండి,మేజర్‌న్యూస్; మండల సర్వసభ్య సమావేశం తేది 28-6-2024 శుక్రవారం 11 గంIIIలకు మండల పరిసత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎమ్‌పిడిఓ దానియల్ గురువారం ఓ ప్రకటలో తెలిపారు. ఈ సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రత్యేకంగా హాజరుకానున్నందున మండల పరిదిలోని అదికారులు ప్రజా ప్రతినిదులు సకాలంలో సభకు హాజరుకావాలని ఆయన కోరారు.

# మండల ప్రభుత్వ వైద్యశాలను తనికి చేసిన డిప్యూటి జిల్లా వైద్యాదికారిని




డిండి, మేజర్‌న్యూస్ ; మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా డిప్యూటి వైద్యాధికారిని డాక్టర్ కృష్ణ కుమారి గురువారం తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిని డాక్టర్ శైలితో మాట్డాతు, వైద్యశాలలో వున్న వసతులను, ఇబ్బందులను అడిగి తెల్సుకున్నారు. సమస్యల సరిస్కారానికి తన వంతు కృషి చేస్తానని, వున్న వసతులను ఉపయోగించి వచ్చిన పేషెంట్లకు తగిన వైద్యం అందించాలని, వైద్యశాలను శుబ్రంగా వుంచాలని సూచించారు. ఆలాగే ప్రతి ఆరోగ్య జాతియ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఏబి స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయాలి



మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ పట్టణంలో ఏ బి స్విచ్ బోర్డులు లేకపోవడం వల్ల అడపా దడపా కరెంట్ పోతుందని బీసీ రిజర్వేషన్ సాధన సమితి బిఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాడు మోత్కూరుకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్‌కి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఎబి స్విచ్ బోర్డులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత సొసైటి సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర యాదయ్య, నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

# సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

### ఆలయ కమిటీ చైర్మన్ ఊరే శ్రీదేవి లక్ష్మణ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకండ్ల గ్రామపంచాయతీ పరిధి లోని మాల్ వెంకటేశ్వర్‌నగర్ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్న సంతోష్ మాత అమ్మవారికి ఉదయము పంచామృతాభిషేకము, అలంకరణ, కుంకుమార్చన, పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే శ్రీదేవి లక్ష్మణ్ తెలిపారు. ప్రజలు భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

# త్రాగు నీటి సమస్యను తీర్చిన మాజి సర్పంచ్ లక్ష్మి





డిండి, మేజర్‌న్యూస్ ; మండల పరదిలోని ప్రతాప్‌నగర గ్రామంలో తీవ్రమైన మంచినీటి ఎద్దడి వుండడంతో ఆ గ్రామ మాజి సర్పంచ్ జరుపల లక్ష్మి తిరుపతి నాయక్ తన సోంత ఖర్చులతో మంచినీటి వసతి కల్పించారు. వివరాలో కి వెల్తితే . గ్రామంలో మంచి నారు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మాజి సర్పంచ్, కాంగ్రేస్ రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి జర్పుల లక్ష్మి తిరుపతి నాయక్ గురువారం తన సోంత ఖర్చులతో గ్రామంలో బోరువేయించి మోటారు బిగించి మంచినీటి వసతిని గ్రామస్తులకు అందించారు. అందుకుగాను గ్రామస్తులు పలువురు ఆమే సేవలకు దన్యవాదాలు తెలిపారు. ఆమేనే పలువురు ఆదర్శంగా తీసుకోవాలని, సంపాదనే ముఖ్య కాకుండా ప్రజల అవసరాలకోసం వాటిని ఖర్చుచేయాలని పలువురు అనడం విశేషం. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

### కలెక్టర్ హనుమంత్ కె.జండగే



మోత్కూర్ మేజర్ న్యూస్: ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జండగే రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం మోత్కూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి దరణి పెండింగ్ దరఖాస్తులను, ధరణి రిజిష్ట్రేషన్లను పరిశీలించారు. ధరణి మాడ్యూల్ సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ డి. రాంప్రసాద్, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్లు కాల్చివేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోదీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోదీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్పురావాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ల ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుదతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది. మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్పారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడీస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్లకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీది కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీసుకు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వే' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు. ప్రత్యేక చట్టం కావాలి. దేశంలో సమసమాజం రావాలన్నా:

విద్యార్థులు పాఠశాలల అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన

# దాతల సేవలు అభినందనీయం

## - ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్

### - ఎంపీపీతో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిన గుర్రం రాజు రజిత దంపతులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యార్థులు పాఠశాలల అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన దాత గుర్రం రాజు రజిత సేవలు అభినందనీయం అని ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు. గురువారం మండలం లోని రావిగూడెం, జక్కల వారిగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు కావాల్సిన సామాగ్రిని పంపిణీ చేయడానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం గుర్రం రాజు రజిత దంపతుల తో కలిసి నోట్ పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, పెన్సిల్, వాటర్ బాటిల్స్, ఎంపీపీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తీర్చాలని కోరారు. రానున్న రోజుల్లో పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునివ్వగా అందుకు గుర్రం రాజు రజిత దంపతులు తప్పనిసరిగా పాఠశాలల అభివృద్ధి కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో డిస్క్ బెంచ్‌లను కూడా అందిస్తామన్నారు. విద్యార్థుల కోసం దాతలు ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఈసారపు యాదయ్య, సుధాకర్, టీచర్లు, పుష్పలత, ధనలక్ష్మి, సిఆర్పిలు సతీష్, నర్సింహ, కంప్యూటర్ ఆపరేటర్ చంద్రమౌళి, ఏపీవో శివరాత్రి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల స్వామి యాదవ్, వరికుప్పల వెంకన్న, వేముల లింగస్వామి, యంపల్ల శంకర్, ఏఎన్ఎం ఆశ వర్కర్ వరికుప్పల లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్

# ఓవైసీ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ ఎంపీగా అసదుద్దీన్ ఓవైసీ పార్లమెంటులో ప్రమాణ స్వీకార అనంతరం 'జై పాలస్తీనా'అనే నినదించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. పాలస్తీనాకు కట్టుబడి ఉన్నట్లు ఆయన తెలిపినందుకు వెంటనే రాష్ట్రపతి చొరవ తీసుకొని ఎంపీ పదవికి అనర్హుడిగా ప్రకటించాలని పేర్కొన్నారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని,సమగ్రతను కాపాడుతానని చెప్పిన ఆయన రాజ్యాంగం పట్ల గౌరవ మర్యాద లేకుండా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. భారతదేశం నా మాతృభూమి, భారతీయులందరూ నా సహోదరులు అని సోదర భావంతో మెలుగుతున్నటువంటి ఈ దేశ ప్రజలలో మతపరమైన విద్వేష పూరిత వ్యాఖ్యలు చేయడం సరైన కాదని హితవు పలికారు. భారత దేశ ప్రజలకు భారత రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు సభ్యునిగా ఉన్న అసదుద్దీన్ ఓవైసీ బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని ఎడల రాష్ట్రపతి పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలని తెలిపారు.

ప్రజల ఆరోగ్యం ఆర్గానిక్ వ్యవసాయంతోనే

# సేవ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సీఈవో మూల కృష్ణ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఆర్గానిక్ వ్యవసాయం ద్వార పంటలు, కూరగాయల పెంపకం చేయాలని తద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ఆర్గానిక్ వ్యవసాయం ప్రముఖ పాత్ర వహిస్తుందని సేవ్ ఫౌండేషన్ స్వచంద సంస్థ సీఈవో మూల క్రిష్ణ అన్నారు. భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ సాయి లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవ ఎరువుల వాడకం ద్వార భూమిని సారవంతం చేసి అధిక దిగుబడిని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత పరిస్తితులలో రసాయన ఎరువుల వాడకం తగ్గించటం ద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడగలుగుతామని అన్నారు. సాంకేతిక, అధునాతన పనిముట్లు వాడకం ద్వారా రైతు మీద పని భారం పడకుండా కూలీల ఖర్చులు తగ్గించగలుగుతామని అన్నారు. ఈ సందర్భంగా జీవ ఎరువులు ఎలా తయారు చేయడం అనేది ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ కార్యక్రమంలో రైతులు, విధ్యార్థులు, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.



# పెన్‌పహాడ్‌లో మూడు గ్రామాలకు మీసేవ కేంద్రాలు

## - ఏపిఎం అజయ్ నాయక్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండలంలోని మూడు గ్రామాలకు మహిళా శక్తి పేరున మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఏపిఎం అజయ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతో పాటు అనంతతారం, గాజులమల్కాపురం గ్రామాలలో నూతన మీసేవ కేంద్రాలు మంజూరూ చేయనున్నట్లు వాటి కొరకు మహిళా స్వయం సహాయక సంఘములో సభ్యురాలిగా ఉండి, ఇంటర్ చదువుతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానంలో సర్టిఫికెట్ కలిగిన మహిళలకు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆయా గ్రామ సంఘ బంధాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన తెలిపారు.

# హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

## - హుండీ ఆదాయం 3.49 కోట్లు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం 30రోజుల హుండీ ఆదాయాన్ని కొండ క్రింద సత్యనారాయణ స్వామి వ్రత మండప భవనంలో లెక్కించారు. గురువారం శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి 30 రోజుల హుండీ ఆదాయం రూ.3,49, 47,177, బంగారము 166 గ్రాములు, వెండి 4 కిలోల 750 గ్రాములు, విదేశీ రూపాయలు అమెరికా - 1163 డాలర్లు, ఆస్ట్రేలియా 5 డాలర్లు, యూఏఈ - 210 దిరమ్స్, నేపాల్ - 400 రుపిస్, సౌదీ అరేబియన్ 37 రియల్, సింగపూర్ 40 డాలర్స్, కువైట్ 2 దినర్, కతర్ 60 రియల్ఒమన్ 200 బైస పోలాండ్ జ్లోటీ 20 మరిషస్ రూపీ 300, శ్రీలంక రూపీ 100,ఒమన్ 1 రియల్ ఆలయ ఖజానాకు రావటం జరిగిందని ఆలయ ఈవో భాస్కర్ రావు వెల్లడించారు. వివిధ రకాల కరెన్సీ వచ్చినవి. ఈ ప్రక్రియలో ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఆలయ ఖజానాకు ఆదాయం భారీ స్థాయిలో వరుస సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీ కొనసాగి ఆలయానికి ఆలయ ఖజానాకు ఎక్కువ మొత్తంలో ఆదాయం సమకూరుందని చెప్పవచ్చు.



# మాజీ సిఎం కేసీఆర్‌తో భేటీ అయిన పగిల్ల సతీష్

## - బిఆర్ఎస్ పార్టీ రాజకీయ పరిస్థితులు భవిష్యత్తు రాజకీయం పై వివరించిన ఉద్యమ కారుడు



మునుగోడు, మేజర్‌న్యూస్ : గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్‌లో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై, భవిష్యత్తు రాజకీయ కార్యక్రమం పై ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండలం నుండి ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ పార్టీ నిఖార్సైన నాయకుడు మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన పగిల్ల సతీష్‌కు ఆహ్వానం అందినది. పార్టీ ఆహ్వానం మేరకు గురువారం ఎర్రవెల్లిలోని ఫాం హౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావును బేటి అయి పార్టీ స్థితిగతులపై చర్చించారు. అనంతరం పార్టీ పట్ల పూర్తి విదేయత, విజ్ఞతి ఉండడం పట్ల మాజీ సిఎం కెసిఆర్ అభినందచారని ఆయన మీడియాతో తెలిపారు.

# పారుపల్లి పాల సంఘం చైర్మన్‌గా జూకంటి వీరయ్య




రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండలంలోని పారుపల్లి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం చైర్మన్‌గా జూకంటి వీరయ్యను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నూతన డైరెక్టర్లుగా చిన్న బాలరాజు, రాంపల్లి నాగయ్యలను ఎన్నుకున్నారు. మా ఎన్నికలకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. సహకారం సంఘ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాలే నర్సింలు, డైరెక్టర్లు యాకయ్య, మహేందర్, మహేష్, నాగేషమ్మ, భిక్షపతి, వీరయ్య, రాపోలు లక్ష్మారెడ్డి, గౌరబక్కయ్య, సీతాల వీరయ్య, నవీన్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి

**విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్త డిమాండ్**

**నేడు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీల ఇళ్ళ ముట్టడి కార్యక్రమం**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నీట్ పరీక్ష సమస్యపై దేశ ప్రధాని నరేంద్రమోడీ నిర్లక్ష్యపు వైఖరిని,నీట్ విద్యార్థుల సమస్యలపై ఇప్పటివరకు మాట్లాడని తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్లమెంట్ ఎంపీల తీరును నిరసిస్తూ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ ఎంపీల ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్ ను బల్మూరి వెంకట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన నేతలు మాట్లాడుతూ..శుక్రవార రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీ ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని పెద్దఎత్తున నీట్ బాధిత విద్యార్థులను సమీకరించి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు పై చిత్తశుద్ధి లేని కేంద్ర ప్రభుత్వం నశించాలని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలు గా బీజేపీ హయాంలోనే టెస్టింగ్ ఏజెన్సీ లు పరీక్ష నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందారని,వాటి మూలంగానే విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకం గా మారిందన్నారు. నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పుతూ మరల పరీక్షను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ కు నీట్ సమస్య పరిష్కారం కోరుతూ అపాయింట్మెంట్ కోరనున్నామని, వారు సానుకూలంగా స్పందించి ప్రతినిధి బృందంను ఆహ్వానిస్తారని వేచి చూస్తామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నేతలు....

బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ, ఎన్ఎస్.యు.ఐ. రాష్ట్ర అధ్యక్షుడు), కల్లూరు.ధర్మేంద్ర, నెర్లకంటి శ్రీకాంత్ (ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్), మూర్తి (ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి), డి. రామ కృష్ణ, మహేష్ (పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు), ఎండీ. జావీద్ (డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి), కె.ఎస్.ప్రదీప్ (పి.వై.ఎల్.రాష్ట్ర అధ్యక్షుడు),

# ప్రజా అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఆనకట్టలాంటి అండర్ పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టవద్దు

## జిహెచ్ఎంసి కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవిజయవాడ జాతీయ రహదారి రోడ్డు అభివృద్ధిలో భాగంగా వనస్థలిపురం పనామా చౌరస్తా దుర్గా విలాస్ హోటల్ నుండి ఆటోనగర్ వరకు నిర్మిస్తున్న అండర్ పాస్ రోడ్డు నిర్మాణం పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్, మన్సూరాబాద్ కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి బిజెపి నాయకులతో కలిసి అడ్డుకున్నారు. విజయవాడ జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా అండర్ పాస్ రోడ్డుకు సంబందించిన పూర్తి వివరాలు ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రజలకు వివరించిన తర్వాతనే పనులు చేపట్టాటలని ఈ సందర్భంగా కార్పోరేటర్ అధికారులను డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి పరిధి అయిన ఈ ప్రాంతంలో పిల్లర్లతో కూడినటువంటి ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని మట్టితో కూడిన ఎత్తయిన రోడ్డుకు ఇరువైపులా ప్రహారీ నిర్మాణం వల్ల వ్యాపారాలకు అంతరాయం, కాలనీలకు కనెక్టివిటి రోడ్లు లేక పోతె ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రజల అభిప్రాయాలను ఆర్ అండ్ బి శాఖ అధికారులు పరిగణలోకి తీసుకోవాలని ప్రజలకు ఈ ప్రాజెక్టుకు సంబందించిన పూర్తి వివరాలు తెలపాల్సిన అవసరం ఉందని లేదంటే పనులు అడ్డుకుంటామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హయత్నగర్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్రెడ్డి, బిజెపి ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్గౌడ్, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్కుమార్గౌడ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్రెడ్డి, నూతి శ్రీనివాస్, తడకమళ్ల విజయ్కుమార్, బండారి భాస్కర్, మునగాల హరీష్రెడ్డి, ముత్యంరెడ్డి, ఎల్లారెడ్డి, కవతారెడ్డి, కడారి యాదగిరి, ప్రవీణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

# గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బి. రాజశేఖర్, కార్యదర్శులు బి. జగదీశ్వర్,గంద్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం.రమేష్ తదితరులు గురువారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది..క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒక రకంగా అటు ప్రభుత్వంతో ప్రజలతో ఉంటూ సర్వీసు చేస్తున్న వారి జాబితా లో జర్నలిస్టులు ప్రధానంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండటం తో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఫెడరేషన్ నేతలు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తి వారు కోరారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్?, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్? జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం తరపున తమవంతు సహకారం అందించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. గురుకుల విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా ద్వారా సీట్లు కేటాయించాలని కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

# బిఆర్ అంబేద్కర్ సమకాలికుడు బొజ్జా తారకం

## రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య



హిమాయత్నగర్,మేజర్ న్యూస్ : పీడిత ప్రజల గొంతుక, హక్కుల దిక్సూచి బీఆర్.అంబేడ్కర్ సమకాలీకుడు బొజ్జ తారకం అని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య కొనియాడారు. న్యాయవాదిగా, హక్కుల కార్యకర్తగా, రచయితగా ఆయన సమాజానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బొజ్జ తారకం ట్రస్ట్ ఆధ్వర్యంలో బొజ్జ తారకం 85వ జయంతి సందర్భంగా ఆయన తెలుగులో అనువదించిన బుద్ధుని ప్రవచకం, బొజ్జా తారకం వ్యాసాలు ఆయన సతీమణి డాక్టర్ బి.విజయభారతి రచించిన స్వతంత్ర భారత దేశం స్త్రీలకు గుప్పెడు దూళినే మిగిలిందా వ్యాస సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జస్టిస్ జి.చంద్రయ్య మాట్లాడుతూ బొజ్జ తారకంను గురువుగా భావించానని, ఆయన చేసిన రచనలు నేడు ఎన్నో వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఆయన రచనలు నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. సమస్యల పరిష్కారంలో, అత్యాచారాలను ఎదురించడంలో బొజ్జ తారకం నేటికి ఆదర్శమన్నారు. మానవ హక్కులను పరిరక్షించుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని కొనియాడారు. ప్రముఖ రచయిత్రి కొండవీటి సత్యవతి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవడానికి బొజ్జ తారకం ఎంతో కృషి చేశారని, ఆయన సతీమణి డాక్టర్ విజయభారతి తన రచనల ద్వారా మహిళలను చైతన్యవంతం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి డాక్టర్ శిఖామణి అధ్యకత వహించగా ప్రొఫెసర్ జి.సత్యనారాయణ, ప్రొఫెసర్ రాణి, మాజీ జిల్లా జడ్జి నిమ్మ నారాయణ, బొజ్జ తారకం ట్రస్ట్ ప్రతినిధి గనుమల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొజ్జ తారకం సతీమణి డాక్టర్ విజయభారతిని జస్టిస్ జి.చంద్రయ్య శాలువతో సత్కరించారు.

## ఫ్లూ వ్యాక్సినేషన్ - వర్షాకాలంలో అవసరమైన రక్షణ కవచం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : కాలం సమీపిస్తున్నందున, ఫ్లూ వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం అత్యవసరం. పెరిగిన జనాభా సాంద్రత మరియు ఫ్లూ వ్యాప్తికి సంభావ్యత కారణంగా హైదరాబాద్ వంటి పట్టణ కేంద్రాలు ఈ కాలంలో అధిక ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నుండి ఇటీవలి డేటా వర్షాకాలంలో ఫ్లూ కేసుల పెరుగుదలను సూచిస్తుంది అని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, చిల్డ్రన్ డాక్టర్ కె.కె. దుర్గా ప్రసాద్, అన్నారు ఇది ఆసుపత్రిలో చేరడం మరియు సమస్యల పెరుగుదలకు దారితీస్తుంది. ఫ్లూ వ్యాక్సినేషన్ ఇన్ఫ్లుఎంజా వైరస్లకు వ్యతిరేకంగా కీలకమైన నివారణ చర్యగా నిలుస్తుంది. రుతుపవనాల ప్రారంభానికి ముందే టీకాలు వేయడం ద్వారా, వ్యక్తులు ఫ్లూ మరియు దాని సంబంధిత సమస్యలను సంక్రమించే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. హైదరాబాద్లో, ఆరోగ్య అధికారులు వివిధ జనాభాను లక్ష్యంగా చేసుకుని ఫ్లూ వ్యాక్సినేషన్ ప్రచారాలను ముమ్మరం చేశారు, ఫలితంగా టీకా కవరేజీ మెచ్చుకోదగిన స్థాయిలో పెరిగింది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నుండి ఇటీవలి గణాంకాల ప్రకారం, ఫ్లూ వ్యాక్సినేషన్ కవరేజ్ గత సంవత్సరంలోనే 20 శాతం పెరిగింది, అర్హులైన జనాభాలో రికార్డు స్థాయిలో 65 శాతానికి చేరుకుంది. మహిళలు మరియు పిల్లల కోసం అంకురా హాస్పిటల్లో, హాని కలిగించే జనాభాను, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లలను రక్షించడంలో ఫ్లూ వ్యాక్సినేషన్ యొక్క కీలక పాత్రను మేము నొక్కిచెప్పాము. ఈ సమూహాలలో ఫ్లూ రోగనిరోధక శక్తిని నిర్ధారించడం అనారోగ్యం సంభవనీయతను తగ్గించడమే కాకుండా వర్షాకాలంలో ఆరోగ్య సంరక్షణ వనరులపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అదనంగా, విస్తృతమైన టీకా ప్రయత్నాలు కమ్యూనిటీ స్థితిస్థాపకతను నిర్మించడానికి దోహదం చేస్తాయి, కుటుంబాలు మరియు సంఘాలలో ఫ్లూ వైరస్ల వ్యాప్తిని తగ్గించడం.ముగింపులో, హైదరాబాద్ వర్షాకాలం కోసం సిద్ధమవుతున్నందున, ఫ్లూ వ్యాక్సినేషన్కు ప్రాధాన్యత ఇవ్వడం అనేది కీలకమైన ప్రజారోగ్య చర్యగా ఉద్భవించింది. విస్తృతంగా వ్యాక్సినేషన్ను ప్రోత్సహించడం మరియు దాని ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం ద్వారా, హైదరాబాద్ కాలానుగుణ ఫ్లూని సమర్థవంతంగా ఎదుర్కోగలదు మరియు దాని నివాసితుల శ్రేయస్సును నిలబెట్టగలదు. ఈ వర్షాకాలంలో ఆరోగ్యవంతమైన మరియు స్థితిస్థాపకంగా హైదరాబాద్ను తీర్చిదిద్దేందుకు మన ప్రయత్నాలలో ఐక్యంగా ఉందాం.

## ఆల్వాల్ సి. ఐ., రాహుల్ దేవుడును సత్కరించిన బీజేపీ నాయకులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఉత్తమ పోలీస్ సేవ పథకం పొందిన ఆల్వాల్ సి. ఐ., రాహుల్ దేవుడు ను ఆల్వాల్ భారతీయ జనతా పార్టీ నాయకులు ప్లాక్ స్టేషన్ లో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో దండుగుల వెంకటేష్, గోపి, రవి, కిరణ్, దేవయ్య, మురళి, ఆనంద్, మల్లీ కార్జున్ యాదవ్, అజిత్, సాయి, ప్రదీయో, సుదర్శన్, పద్మిను పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఖైరతాబాద్ నియోజకవర్గం లోని హిమాయత్ నగర్ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 14 లో గల పి ఆర్ విద్యాలయ గవర్నమెంట్ స్కూల్ లో పి జె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పి.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్) కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత గారు, అధ్యాపకుల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజ్జులాల గారు (ఖైరతాబాద్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్),దిలీప్ రాజ్ రెడ్డి గారు, జావిద్ గారు, కమల గారు, ఫారుక్ గారు, శివ గారు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించని అధికారులు తప్పుకోవాలి

## - జలమండలి డిజిఎం, మేనేజర్లపై జిఎంకు ఫిర్యాదు - కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్





హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : డివిజన్లో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ నాయకులతో కలిసి హిమాయత్ నగర్ జలమండలి కార్యాలయంలో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లతో కలిసి నిరసన తెలిపారు. ఈ మేరకు గురువారం జలమండలి జిఎం రామకృష్ణకు డీజీఎం సన్యాసిరావు మేనేజర్ మహేందర్ రెడ్డి లపై ఫిర్యాదు చేశారు. డివిజన్లో వాటర్ వర్క్స్ పనులు ఎక్కడ సక్రమంగా జరగడం లేదంటూ ఆక్రోశాన్ని వెలిబుచ్చారు. కాంట్రాక్టర్లు ప్యాచ్ వర్క్ లు చేయక పైపులైన్లు, మ్యాన్ హెూల్స్, డ్రైనేజ్ లైన్లు పొంగిపొర్లుతున్నాయని అన్నారు. వర్షాలకు తోడు అధికారుల పనితీరు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భగ్గు మన్నారు. డీజీఎం, మేనేజర్లు ప్రజాప్రతినిధుల ఫిర్యాదులకు సరిగా స్పందించడం లేదని అన్నారు. పనిచేయని అధికారులు తమ డివిజనకు అవసరం లేదని తెలిపారు. ప్రజల కోసం అధికారులు ప్రజాప్రతినిధుల ఫిర్యాదులకు స్పందించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. లేనిపక్షంలో అధికారులు మరో ప్రాంతానికి వెళ్లవచ్చునని కార్పొరేటర్ నొక్కి చెప్పారు. అధికారులతో సమస్యలు పునరావృతం అవుతే తాము తీవ్రస్థాయిలో స్పందించాల్సి వస్తుందని జి రామన్ గౌడ్ హెచ్చరించారు. అనంతరం దత్తాత్రేయ నగర్ లోని నాలా గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. బస్తీలో రిటైనింగ్ వాల్ అసంపూర్తిగా ఉండడంతో మురుగునీరు బస్తీల్లోకి రావడాన్ని జిహెచ్ఎంసి అధికారులకు చూపించారు. త్వరలో రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేసి బస్తీ వాసుల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు కుంటు పడిన గుడి నిర్మాణ పనులను , కలుషిత మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలంటూ కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈ ఈ పేర్రాజు, డీఈ ప్రవీణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రాము, డి ఈ జగదీష్ ,ఏఈ శ్యాంసుందర్, నాయకులు మహేష్, సర్పరాజ్, వసి, ఫరూక్, కమల రాజేష్ సింగ్, వి శ్రీహరి, తుల్జారాం, జగదీష్ ,హితేష్ ,ఖలీల్ ,జైస్వాల్, జాకీ, పూర్ణచందర్, తాజా?, పురుషోత్తం ,అభిషేక్ ,నదీ మ్, జోసఫ్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వీధి దీపాల పోల్‌ను ఏర్పాటు చేయాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రతిరోజు రాత్రి వేళలో డివిజన్లోని కాలనీలో వీధిదీపాల పోల్ పరిశీలించాలని సంబంధిత అధికారుల ఆదేశం ఇవ్వడం జరిగింది.గురువారం ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి డివిజన్లోని పలు కాలనీలలో వీధిదీపాల సమస్యల గురించి ఈఈఎస్ఎల్ అధికారులతో మరియు జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్తో కలిసి సమక్షం నిర్వహించడం జరిగింది.ఎలక్ట్రికల్ అధికారులకు కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి డివిజన్లో నూతన వీధి దీపాలు పోల్ అవసరం ఉందని తెలియజేశారు.ఈ సమావేశంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, ఏఈ, నరసింహ, ఈఈఎస్ఎల్ డిపార్ట్మెంట్, ఏఈ హకిమ్, రహీం పాల్గొన్నారు.

# సర్కిల్ 12లో పర్యటించిన జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి



ఖైరతాబాద్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ జోన్ లోనూతనంగా చార్జి తీసుకున్న జోనల్ కమిషనర్ అనురాగ జయంతి బల్కంపేట బోనాల, గోల్కొండ బోనాలలు ఘనంగా నిర్వహించాలని పలు సమస్యలపై నిర్వాహకులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం సర్కిల్ 12 లో మెహదీపట్నం మల్లేపల్లి,వార్డ్ 76ప్రాంతంలో కలియతిరి గారు.ఈ ప్రాంతంలోని షాపులో వద్ద గాని రోడ్డుపైన గాని ఎలాంటి చెత్తాచెదారం కనపడకుండా చూడాలని నగరాన్ని శుభ్రంగా ఉంచాలని శానిటేషన్ వర్కర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలోసర్కిల్ 12 డిసి నాగేశ్వరరావు, ఏమోహ్ డాక్టర్ విజయ్ రామ్మోహన్ రావు. పాల్గొన్నారు.

# వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

## - కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:చంపాపేట్ డివిజన్ లోని బైరమల్ గూడ సాయి నాగర్ కాలనీ జిహెచ్ఎంసి నిధులు రూ.60 లక్షలతో జరుగుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను గురువారం కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
వరద నీటి నివారణ కొరకు స్టామ్ వాటర్ డ్రైన్ పనులు భాగంగా బైరమల్ గూడ సాయి నాగర్ కాలనీ నందు వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు ఇండ్లలోకి ప్రవేశించడం జరుగుతుంది అని వరద నీటి కాలువ నిర్మాణం పనుల మొదలుపెట్టారు. బైరమల్ గూడ సాయి నాగర్ కాలనీ వాసులతో కలిసి పర్యటించి నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకుని, నాణ్యత లోపం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. స్టామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనుల్లో నేపథ్యంలో కాలనీ వాసులకు కొన్ని ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది. దానికి కాలనీవాసులు అధికారులకు తమ సహాయ,సహకారాలు అందించి అభివృద్ధిలో మీ యొక్క తోడ్పాటు అందివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, కాలనీ ప్రెసిడెంట్ బలరాజ్, కాలనీ వాసులు రాములు, శ్రీనివాస్, పెంట్య, లింగయ్య, బీజేపీ సీనియర్ నాయకులు బల కృష్ణ రెడ్డి, శ్రవణ్, వెంక టేష్, వేణుగోపాల్, రవి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ‘వికలాంగుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు’

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పిలుపు...



ముషీరాబాద్,మేజర్న్యూస్ : వికలాంగుల విద్యా స్థితిగతులు ప్రభుత్వం పాత్ర- అంశంపై బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సదస్సు జరిగింది. హెలెన్ కెల్లర్ 144వ జయంతిని పురస్కరించుకుని ఈకార్యక్రమం జరిగింది. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కే.వెంకట్ సంస్థ అధ్యక్షులు నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. రమీజాబీ మెమోరియల్ అవార్డును ప్రదానం చేసారు. ఉమర్‌ఖాన్, ముత్తినేని వీరయ్య వర్మ, శంకర్ , డా.కే.నాగేందర్, డా.ఇమాద్ ఖాన్, ఏ.నాగేశ్వర్, ఆర్ఎల్‌మూర్తి,ఎం.అడివయ్య, ఆర్.వెంకటేశ్, జి.వెంకట్రావ్‌లు అతిథులుగా పాల్గొన్నారు.వికలాంగుల కోసం ప్రత్యేక విద్యాపాలసీ ఏర్పాటు చేయాలని వక్తలు కోరారు.నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసి వికలాంగుల విద్యకోసం కృషిచేయాలని కోరారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని నేతలకు సూచించారు.

# హెచ్‌ఎంఏ టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రముఖుల జన్మదిన, సంస్మరణ కార్యక్రమాలు



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ఎంఏ టీ) మరియు జయ సూర్య పొట్టి శ్రీరాములు (జే ఎస్ పి ఎస్) హెూమియోపతి మెడికల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కంటిన్యూస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సి ఎం ఈ)లో భాగంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ జన్మదినోతవం మరియు ప్రముఖ సంఘసంస్కర్త తిమినాబాయ్ దాగే సంస్మరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం రామంతపూర్ లో జరిగిన ఈ వేడుకలకు జేఎస్పిఎస్ హెూమియోపతిక్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ లింగరాజు అధ్యక్షత వహించారు. ఈ వేడుకలలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, దేమినాభాయ్ ధగే చిత్రపటాలకు ప్రముఖ వైద్యు లు నమస్కరించి తమ అభిమానాన్ని చాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ పి రజినీ చందర్ క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ (సి ఓ పి డి) గురించి వివరంగా ఉపన్యాసించారు. ప్రముఖ సంఘ సంస్కర్త తిమినాబాయి ధగే సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ హెూమియోపతి వైద్యులు, ఆయుష్ పూర్వాదనపు సంచాలకులు డాక్టర్ జి జనార్దన్ రెడ్డి ఊపిరితిత్తుల వ్యాధుల్లో హెూమియో ఔషధాల ఉపయోగాలు గురించి స్మారకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎంఏ టీ అధ్యక్షులు డాక్టర్ గోపాలకృష్ణ స్వాగతం ఉపన్యాసం చేసి వైద్యులను, విద్యార్థులను ఆహ్వానించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ దుర్గాప్రసాదరావు అసోసియేషన్ నిర్వహించే నిరంతర కార్యకలాపాలు, ఉచిత వైద్య సేవలు గురించి విపులంగా తెలియజేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నగరములోని వివిధ హెూమియోపతి కళాశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా హెచ్ఎంఏటీ ద్వారా ప్రముఖులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు



# సుప్రభాతం 1230 ప్రదర్శన....



ముషీరాబాద్,మేజర్న్యూస్ :జూలై 5న ‘సుపభాతం’ నాటికను ప్రదర్శిస్తున్నారు. రచన నటన నిర్వహణ దర్శకత్వం రవి అండ్ రవి సంస్థ అధినేత మాడుగుల కృష్ణమోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. 40యేళ్ళుగా ఈ సంస్థ ద్వారా 1230 సార్లు ప్రదర్శిఃచామన్నారు. .ఈ నాటికను రెండు తెలుగు రాష్ట్రాల్లో 2వేల సార్లు ప్రదర్శించాలని సంకల్పించిన్నట్లు తెలిపారు.

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# పైలట్ నేనావత్ అరవింద్ చౌహాన్‌కు ఘనంగా సన్మానం



దేవరకొండ, మేజర్‌న్యూస్ః దేవరకొండ పట్టణంలోని అయ్యప్పనగర్‌లోని సెంటిమెరిస్ హైస్కూల్‌లో తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గిరిజన ప్రాంతం దేవరకొండ మండలంలోని గన్య నాయక్ తండ, గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ కుమార్-బుజ్జి పుణ్య దంపతులు కుమారుడు నేనావత్ అరవింద్ చౌహాన్ పైలెట్ ఉద్యోగం పొందినటువంటి సెంటిమెరిస్ హైస్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ నక్షత్ర ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షతన పైలట్ ఉద్యోగం పొందిన నేనావత్ అరవింద్ చౌహాన్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ నక్షత్ర కూడా శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజిక వేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో నివసించే అరవింద్ తల్లిదండ్రులు, సెంటిమెరి స్కూల్లో తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తూ పిల్లలను క్రమశిక్షణ పరంగా భవిష్యత్‌తరాలకు ఉపయోగపడే విధంగా చైతన్యం చేస్తున్నందుకు స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీతలు చొల్లేటి భాస్కరచారి, అంకం చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య స్వామిని అభినందించిన అడిషనల్ కలెక్టర్



అడిషనల్ కలెక్టర్‌కు శాలువాతో సన్మానిస్తున్న అంజయ్య స్వామి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామపంచాయతీ కార్యాలయాల సందర్శన నిమిత్తమై గురువారం జిల్లాలోని కాచారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.గంగాధర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్థాపించిన గాంధీ విగ్రహ దాత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఎదురవడంతో అక్కడ ఉన్న గ్రామ ప్రజలు అధికారుల సమక్షంలో డాక్టర్ వంగపల్లి అభినందించారు. కాచారం గ్రామానికి వచ్చిన కలెక్టర్‌ను డాక్టర్ వంగపల్లి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏసిఎల్‌పి, డిపిఓ,ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ధరణి, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో



ధరణి, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన దామరచర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దరణీ దరఖాస్తుల పరిష్కారంతోపాటు, ప్రజావాణి పిటిషన్ల పరిష్కారాన్ని పరిశీలించారు. దర ణిలో దరఖాస్తులను ఎలా పరిష్కరిస్తున్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంతేగాక తహసిల్దార్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సంరక్షించడంలో తహసిల్దార్ చొరవను అభినందించారు. ముఖ్యంగా ఆరుకోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమి చుట్టు కంచవేసి రక్షణ చర్యలు చేపట్టడం పట్ల ఆయన అభినందించారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, దామరచర్ల తహసిల్దార్ జవహర్‌లాల్ తదితరులు ఉన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌కు వినతి పత్రం అందజేత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట నుండి పాత గుట్ట వరకు గుంతలుగా ఏర్పడిన రోడ్డును బాగు చేయాలని గురువారం సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో టాంగా కార్మికులతో కలిసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి ఇంటి వద్ద కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిర్లా ఐలయ్య ప్రస్తుతం వెళ్లడానికి రేపటి నుండి గుంతల్లో మట్టి వేయించి మెరుగుపరుస్తారని ఆరు మాసాలలోపు అట్టి రోడ్డును డబుల్ రోడ్డుగా మారుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ వినతి పత్రంపై వెంటనే స్పందించి రోడ్డు పూర్తి చేయుటకు హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఆర్య పుష్ప, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాటూరి మల్లయ్య రాయగిరి, బాలకిషన్, టంగా కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం కాటం, గుండు అంజయ్య, కొన్నే ముత్యాలు, నోముల సత్యనారాయణ, పాల్తి శంకర్, శ్రీరాములు, ఎండి మహమ్మద్ పాల్గొన్నారు.

# మోత్కూర్‌ను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే మందుల సామేల్





మోత్కూర్ మేజర్ న్యూస్ః రానున్న ఐదు సంవత్సరాలలో మోత్కూరును మోడల్ సిటిగా తీర్చిదిద్దుతానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారం పిఎసిఎస్‌లో నిర్వహించిన సంఘం 23వ కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మోత్కూర్‌లో ఉన్న వనరులను ఉపయోగించుకోని మండల అభివృద్ధికి పాటుపడనున్నట్లు తెలిపారు. పిఆర్ రోడ్ల మరమ్మత్తులు, 30 పడకల ఆసుపత్రి అగ్ని మాపక కేంద్రమునకు శాశ్వత ప్రభుత్వ భవనముతో పాటు, మోత్కూర్‌ను రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకై కృషి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీకి 4,5 సార్లు నిధులు విడుదల చేయడం వల్ల వడ్డీ కూడా మాఫీ కాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతులకు మేలు చేసే విధంగా ఉంటుందన్నారు. రైతు సేవా సహకారం సంఘంలో గత 20 సంవత్సరాలుగా జరిగిన అవకతవకలు చాలా ఉన్నాయని, వాటి పరిష్కారానికి విచారణ కమిటీని కూడా వేయాలని తీర్మాణం చేసినట్లు తెలిపారు. రైతులకు కావలసిన ఎరువులు సకాలంలో అందించుటకు డిఏపి, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు సంఘంలో అందుబాటులో ఉన్నాయని, రైతులు వినియోగించుకోవాలని చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో సంఘం డైరెక్టర్లు డాక్టర్ జి లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కారుపోతుల ముత్తయ్య తాళ్లపల్లి స్వామి, జిట్ట లక్ష్మయ్య, బండ పద్మ, బుషిపాక సుజాత, ఆకుల వెంకటేశ్వర్లు, పురుగుల మల్లయ్య, దేవసరి రాములు, సంఘ కార్యదర్శి వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః శాలిగౌరారం లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాడె ఒకల సత్యనారాయాణ, ప్రధాన కార్యదర్శిగా మారోజు వెంకటాచారి, కోశాధికారిగా వడ్డ భిక్షం, ఉపాధ్యాక్షులు-1 చామల మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు-2 రాపాక రాజు, సలహాదారులు రామడుగు వెంకట్రామశర్మ, ఆకవరం అశోకచారి, నిమ్మల ఆంజనేయులు, లీడర్‌షిప్ మెంబర్‌గా గజలాల్ శేఖర్ బాబు, చిర్రబోయిన శ్రీనివాస్, సర్వీస్‌మెంబర్‌గా బచ్చు ఆంజనేయులు, మార్కెటింగ్ మెంబర్‌గా మొరారాశెట్టి కరుణాకర్, ఎక్స్‌టెన్షన్ మెంబర్‌గా యంగలి రామకృష్ణ, మహిళా ప్రతినిధిగా యారాల పద్మ, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్‌గా మారం వేణుగోపాల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎర్ర శంభులింగారెడ్డి, రావిరవాల అశోక్, బాణాల రాంరెడ్డి, గంట అంజిరెడ్డి, బడిగె శ్రీనివాస్‌లు ఉన్నారు.

# భూ సమస్యలు పరిష్కారించారు

### కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ

నదిగూడెం, మేజర్‌న్యూస్ : ధరణిలో పెండింగ్‌లో ఉన్నభూ సమస్యలను పరిష్కరించాలని కోదాడ ఆర్డీఓ సిహెచ్ సూర్యనారాయణ ఆదేశించారు. గురువారం నడిగూడెం తహసిల్దార్ కార్యాలయంలో ధరణి పైళ్లను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హేమమాలిని, డిప్యూటీ తాసిల్దార్ హేమమాలిని, డిప్యూటీ తాసిల్దార్ హేమలత, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.